
# DD9 వార్త


తెలుగు దినపత్రిక
ఆదివారం, జనవరి 11, 2026

## నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఘన సత్కారం

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే పాయం
- తోగ్గు గ్గుడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ మడకం. కృష్ణ దంపతులను సన్మానించిన పొంగులేటి



8 లో






# కాంగ్రెస్‌లో గులాబీ పెత్తనం

- హస్తం అస్తవ్యస్తం!
- కారు దిగి వచ్చినవాళ్లకే రాజకీయం
- జెండా మోసినోడికి అన్యాయం!
- సీనియర్లకు మొండి చేయి..
- వలసదారులకు వీఐపీ మర్యాదలు!
- ఇది కాంగ్రెస్‌నా? బీఆర్ఎస్‌నా?
- పార్టీని భ్రష్టు పట్టిస్తున్న కీలక నేతల వైఖరి!
- అంతర్గత కలహాలు భగ్గుమంటున్నాయి!
- ఇదే కొనసాగితే కాంగ్రెస్‌కు భారీ నష్టం ఖాయం!

2 లో

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలు తారస్థాయికి చేరుకున్నాయి. వలస వచ్చిన బీఆర్ఎస్ నాయకుల పెత్తనం పెరిగిపోవడంతో కాంగ్రెస్‌లో అసంతృప్తి సెగలు రాజుకుంటున్నాయి. తరతరాలుగా కాంగ్రెస్ జెండా మోసి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు నేడు పక్కన పడిపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిన్నటి వరకు కారు గుర్తు కింద రాజకీయాలు చేసిన నాయకులు నేడు హస్తం పార్టీలో కీలకంగా మారడంపై తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. వారికే వీఐపీ స్థాయి మర్యాదలు, ప్రాధాన్యతలు కల్పిస్తుండటంతో సీనియర్ నాయకుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులను పక్కన పెట్టి వలస వచ్చిన వారిని ముందుకు నెట్టడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

వైరా, డీడీ9 వార్త






## విశ్వహిందీ దినోత్సవం.. ఎన్‌పీసీ రామగుండంలో హిందీ వర్క్ షాప్

- జర్నలిస్టు స్టులు, ఎన్టీపీసీ ఉద్యోగులకు హిందీ భాష వినియోగంపై ప్రత్యేక శిక్షణ
- అధికారిక, సాంకేతిక పనుల్లో హిందీ వినియోగంపై నిపుణుల మార్గదర్శనం

11 లో

## మేడారం మహాజాతర ఏర్పాట్లపై ప్రభుత్వ హై లెవల్ సమీక్ష

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రుల బృందం మేడారం పర్యటన
- పాల్గొనున్న పొంగులేటి, దుద్దిళ్ల శ్రీధర్, కొండా సురేఖ, పొన్నం, సీతక్కలు
- రూ.250 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు దాదాపు పూర్తి
- మిగిలిన పనులు ఈ నెల 15లోపు పూర్తి చేయాలని ఆదేశాలు
- హరిత హోటల్‌లో జాతర అభివృద్ధిపై హై లెవల్ సమీక్ష సమావేశం
- సమ్మక్క–సారలమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు, మొక్కులు
- గద్దెలు, రోడ్లు, మౌలిక వసతులపై క్షేత్రస్థాయి పరిశీలన
- మేడారంలో కలెక్టర్, ఎస్పీ సహా ఉన్నతాధికారుల మకాం
- మంత్రుల పర్యటన నేపథ్యంలో భారీ పోలీసు బందోబస్తు




ప్రపంచ ప్రసిద్ధ మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతర ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వం హై లెవల్ సమీక్ష నిర్వహిస్తోంది. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఐదుగురు మంత్రులతో కూడిన బృందం ఆదివారం మేడారానికి రానుంది. ఈ బృందంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క పాల్గొననున్నారు. ఏటూర్ నాగారం, (డిడి9 వార్త)

12 లో

# కాంగ్రెస్‌లో గులాబీ పెత్తనం

- హస్తం అస్తవ్యస్తం!
- కారు దిగి వచ్చినవాళ్లకే రాజకీయం
- జెండా మోసినోడికి అన్యాయం!
- సీనియర్లకు మొండి చేయి..
- వలసదారులకు వీఐపీ మర్యాదలు!
- ఇది కాంగ్రెస్‌నా? బీఆర్ఎస్‌నా?
- పార్టీని భ్రష్టు పట్టిస్తున్న కీలక నేతల వైఖరి!
- అంతర్గత కలహాలు భగ్గుమంటున్నాయి!
- ఇదే కొనసాగితే కాంగ్రెస్‌కు భారీ నష్టం ఖాయం!




**వైరా, జనవరి 10, డీడీ9 వార్త** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలు తారస్థాయికి చేరుకున్నాయి. వలస వచ్చిన బీఆర్ ఎస్ నాయకుల పెత్తనం పెరిగిపోవడంతో కాంగ్రెస్ లో అసంతృప్తి సెగలు రాజు కుంటున్నాయి. తరతరాలుగా కాంగ్రెస్ జెండా మోసి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు నేడు పక్కన పడి పోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిన్నటి వరకు కారు గుర్తు కింద రాజకీయాలు చేసిన నాయకులు నేడు హస్తం పార్టీలో కీలకంగా మారడంపై తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. వారికే వీఐపీ స్థాయి మర్యాదలు, ప్రాధాన్యతలు కల్పిస్తుండటంతో సీనియర్ నాయకుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులను పక్కన పెట్టి వలస వచ్చిన వారిని ముందుకు నెట్టడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఇన్నాళ్లు కాంగ్రెస్ గెలుపుకోసం కష్టపడ్డ కార్యకర్తలు నేడు జెండా కూలీలుగా మారిపోయారని ఆవేదన వ్యక్తమవుతోంది. పార్టీ కార్యాలయాలు, కార్యక్రమాలు, సమావేశాలకు కొందరు సీనియర్ నేతలు దూరంగా ఉంటున్నట్లు సమాచారం. ఇది కాంగ్రెస్ పార్టీనా? లేక బీఆర్ ఎస్ కు మరో శాఖలా మారిందా? అనే వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పార్టీని భ్రష్టు పట్టిస్తున్న కీలక నేతల వైఖరే ఈ పరిస్థితికి కారణమని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. వైరా నియోజ కవర్గంలో కాంగ్రెస్ కు గట్టి పునాది వేసిన నాయకులకు సరైన గుర్తింపు లేకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా వలసదారులకే టికెట్లు ఇస్తారనే ప్రచారం కలవరం రేపుతోంది. కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహంతో వెనక్కి తగ్గుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే ఎన్నికల్లో పార్టీకి భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రాజకీయ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. మొత్తంగా వైరా కాంగ్రెస్ లో నాయకత్వ లోపం స్పష్టంగా బయటపడిందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## సింగరేణి ఆర్.జి–3 జీఎం మధుసూదన్ రావుకు ఘన సత్కారం

**మంథని, జనవరి 10 (డిడి 9 వార్త);** సింగరేణి సంస్థ ఆర్.జి-3 ఏరియా జనరల్ మేనేజర్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మధుసూదన్ రావును జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు గొర్రె నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నరేష్ యాదవ్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు. ఆర్.జి-3 ఏరియాను మరింత ప్రగతిపథంలో నడిపించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నాగేపల్లిలో మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మత్తులు
# రైతుల సమస్యలపై సర్పంచ్ చొరవ

మంథని, జనవరి 10 (డిడి 9 వార్త);రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ ఏర్పడడంతో గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్ దగ్గరుండి సిబ్బందితో మరమ్మత్తులు చేపట్టించారు. నీటి వృథా కాకుండా తక్షణ చర్యలు తీసుకోవడంతో గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.అదే విధంగా గ్రామంలో రైతులకు పంట పొలాలకు పందుల వల్ల నష్టం జరుగుతుందని రైతులు సర్పంచ్ దృష్టికి తీసుకురాగా, పందుల యజమాని సారయ్యను పిలిపించి సూచనలు చేశారు. పందుల వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా షెడ్డును ఏర్పాటు చేసి అందులోనే పందులను పెంచుకోవాలని, పంటలకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వేగోళపు శ్రీనివాస్ గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాజాపూర్ ఉపసర్పంచ్‌కు మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ సన్మానం

**మంథని, జనవరి 10 (డిడి 9 వార్త);** హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో నూతనంగా ఎన్నికైన రాజాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ తో పాటు వార్డు సభ్యులు కాల్వ రజిత, శ్రీనివాస్ లను తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు ముందుండి పని చేయాలని, ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణవేణి హై స్కూల్ లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు

**మంథని జనవరి 10, (డిడి 9 వార్త);** మంథనిలోని కృష్ణవేణి హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భోగి మంటలు ఏర్పాటు చేసి సంక్రాంతి పొంగలిని తయారు చేశారు. విద్యార్థులు సంక్రాంతి పండుగ సంబంధించిన వివిధ వేషధారణలతో అలరించారు. అనంతరము పాఠశాల విద్యార్థులతల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందినవారు మొదటి బహుమతి ఏం తిరుమల.రెండవ బహుమతి సి.హెచ్ స్వరూప.మూడవ బహుమతి ఏం. కళ్యాణి గార్లకు ఆకర్షణీయమైన బహుమతులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పట్ల సంతోషిని,ఆదిత్య హాస్పిటల్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శిరీష, మరియు మెడగోని వెంకటేష్ పిల్లలను భోగిపళ్ళతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టరు జాఫర్ హుస్సేన్, సుదర్శన్ రెడ్డి, నరేష్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు పండగలు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన పెంపొందిస్తాయని అన్నారు. తల్లిదండ్రులకు, పిల్లలకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లిదండ్రుల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల మరియు విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణము కలకలలాడింది. ఈ సంబరాలలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన పథకాన్ని సెంట్రలైజడ్ కిచెన్ పేరుతోని

# ప్రైవేట్ పరం చేయడాన్ని మానుకోవాలి

- **54,200 మంది వంట కార్మికులు రోడ్డున పడే ప్రమాదం ఉంటుంది,**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన తెలంగాణ మధ్యాహ్న బోజన పథకం జిల్లా కమిటీ సమావేశంలో, సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థ మీద ముఖ్యమంత్రి సమీక్ష చేస్తున్న సందర్భంలో గతంలో గౌరవనీయులు ఆకునూరి మురళి కమిషన్ ద్వారా మధ్యాహ్న భోజన పథకం విషయంలో రిపోర్ట్స్ తయారు చేపించుకోవడం జరిగినది, కానీ ఆ రిపోర్టును ఏ మాత్రం బయట పెట్టకుండా వారు చేసిన అమూల్యమైన సూచనలను తీసుకోకుండా,ఈరోజు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు పరం చేయడానికి సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం పేరుతోని రెండు నియోజకవర్గాలకు ఒకటి చొప్పున అక్షయపాత్ర అనే అనే పేరుతోని హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్కు కట్టబెట్టడానికి ఎందుకు ప్రయత్నిస్తున్నారు ఒకసారి పునః సమీక్ష చేసుకోవాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ కోరారు, ముఖ్యమంత్రి గత ప్రభుత్వ హయాంలో పాఠశాలలో వంటలు చేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మికులు వేతనాలు పెంచాలని విద్యార్థులకు ఇస్తున్న మెనూ చార్జీలు పెంచాలని అనేకమైన పోరాటాలు చేస్తున్న సందర్భంలో నేటి ముఖ్యమంత్రి ప్రస్తుతం ఉన్న మంత్రులు శాసనసభ్యులు ప్రతి ఒక్కరూ మేం చేస్తున్న సమ్మెలో పాల్గొని మాకు సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలియజేసిన సందర్భంలో మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంట కార్మికులకు రూపాయలు పదివేల వేతనాలు చెల్లిస్తామని మెనూ చార్జీలు పెంచేస్తామని బిల్లులు కూడా పెండింగ్ లేకుండా ఏ నెలకి అందిస్తామని ఇది జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అది జరగాలంటే మధ్యాహ్న భోజన వంట కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరడం జరిగింది. ఆ సందర్భంలో రాష్ట్రంలో ఉన్న 54,200 మంది వంట కార్మిక కుటుంబాలు ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం తీవ్రంగా కృషి చేసి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురాగలిగాము అన్నారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన సందర్భంలో గత హామీలను విస్మరించి ముఖ్యమంత్రి వంట కార్మికులనందరినీ రోడ్డు మీద పడేసే విధంగా వంట పథకాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడానికి ప్రయత్నాలు చేయడం సమంజసం కాదు అన్నారు. కనుక వంట కార్మికుల శ్రేయస్సు దృష్టితోని పథకాన్ని ప్రైవేటుపరం చేయకూడదని అన్నారు. దానితోపాటు ఎన్నికల హామీలు అయినా పదివేల వేతనాలు వెంటనే చెల్లించే విధంగా పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసే విధంగా కృషి చేయాలని గత ప్రభుత్వంలో ప్రవేశ పెట్టిన అల్పాహారానికి సంబంధించిన బిల్లులు పది నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా 22 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నవి ఆ డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కనుక ముఖ్యమంత్రి గారు కాంగ్రెస్ పార్టీ 10 కాలాలపాటు అధికారులు ఉండాలని కోరుకుంటే ఎన్నికల హామీలను మాత్రమే అమలు చేయాలని దానికి భిన్నంగా ప్రవర్తిస్తే ఏ ప్రభుత్వాలు మనుగడ చేయలేవని సూచించారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 54,200 కుటుంబాలు ఆందోళనకు దిగే పరిస్థితులను కల్పించకూడదని ఈ సందర్భంగా తెలియజేశారు ,ఈ సమావేశంలో పాల్గొన్నావారు జిల్లా ప్రదాన కార్యదర్శి గున్నాల రాజకుమారి, ఉపాద్యక్షురాలు పోరెడ్డి ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు కుడుముల సమ్మక్క, ముద్దబోయిన భారతి, పౌర రాధ, మాలగాని కమలక్క.

# పండుగలకు ఊరేళ్తున్నారా..! ఈ జాగ్రత్తలు పాటించండి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 10:**

సంక్రాంతి సందర్భంగా అనేక మంది తమ స్వగ్రామాలకు ప్రయాణాలు చేస్తుంటారు. ఈ సమయంలో ఖాళీగా ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు.సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో గస్తీని మరింత పటిష్టం చేశామని తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు కూడా పోలీసులకు సహకరించి భద్రతా చర్యలు పాటించాలని సూచించారు.



**సంక్రాంతికి ఊరెళ్లే వారికి మహబూబాబాద్ జిల్లా పోలీసుల సూచనలు చేశారు.**

- జిల్లాలోని కాలనీలు, ఇళ్లు, షాపులు, అపార్టుమెంట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.
- ఇంట్లో లేని సమయంలో నమ్మకమైన ఇరుగు-పొరుగు వారిని ఇంటిని గమనించమని చెప్పాలి.
- విలువైన వస్తువులను ద్విచక్ర వాహనాల డిక్కీలు లేదా కార్లలో వదిలివేయరాదు.
- వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలపరాదు.
- బీరువా తాళాలను ఇంట్లో ఉంచకుండా మీతో పాటు తీసుకెళ్లాలి.
- ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.
- గేటుకు తాళం వేసి ఉన్న ఇళ్లలోనే దొంగలు పడే అవకాశం ఎక్కువ ఉంది.
- ఊర్లకు వెళ్లేవారు ఇంట్లో ఒక గదిలో లైట్ వెలిగించి ఉంచడం మంచిది.
- ఇంటి ముందు చెత్త, పత్రికలు, పాల ప్యాకెట్లు పేరుకుపోకుండా చూడాలి.
- పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.
- విలువైన వస్తువులు, ఆర్థిక విషయాలను ఇతరులతో పంచుకోవద్దు.
- వాహనాలకు హ్యాండిల్ లాక్తో పాటు వీల్ లాక్ తప్పనిసరిగా వేయాలి.
- ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవడం ఉత్తమం.
- టైమర్తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవచ్చు.
- ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ లేదా నాణ్యమైన సెక్యూరిటీ లాక్ వాడాలి.
- సీసీ కెమెరాలను ఆన్లైన్ ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలించాలి, డీవీఆర్ను రహస్య ప్రదేశంలో ఉంచాలి.
- హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా మొబైల్ నుంచే ఇంటిని ప్రత్యక్షంగా చూడవచ్చు.
- దృఢమైన తలుపులు, నాణ్యమైన గ్రిల్స్తో రెండంచెల భద్రత ఏర్పాటు చేసుకోవాలి.
- కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలి.
- ప్రజలు పోలీస్ గస్తీకి సహకరించాలి, బీట్ కానిస్టేబుల్ నంబర్ దగ్గర ఉంచుకోవాలి.
- అనుమానితుల కదలికలను వెంటనే పోలీసులకు తెలియజేయాలి.
- ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలి.
- నమ్మకమైన వాచ్మెన్ / సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలి.
- కాలనీవాళ్లు కమిటీలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు, వాచ్మెన్లను ఏర్పాటు చేసుకోవాలి.
- అపార్టుమెంట్లలో కొత్తవారి వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలి.
- సోషల్ మీడియాలో మీ ప్రయాణ వివరాలు షేర్ చేయకపోవడం మంచిది.
- దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ చిరునామా, ఫోన్ నంబర్ను పోలీస్ స్టేషన్కు తెలియజేయాలి.
- అనుమానాస్పద కదలికలపై డయల్ 100 లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలనీ ఎస్పీ ప్రకటనలో తెలిపారు.



# పశువైద్య శిబిరాలు నిర్వహిస్తే వ్యాధులనుత్వరగా గుర్తించవచ్చు

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (గార్ల) జనవరి 10:**

పశు వైద్య శిబిరాలను గ్రామాలలో నిర్వహించడం ద్వారా వ్యాధులను తొందరగా గుర్తించి చికిత్స అందించవచ్చు అని పశు వైద్య అధికారి సురేష్ అన్నారు. గార్ల మండలంలోని శేరిపురం గ్రామంలో వాసు వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. పశువుల గర్భ సంబంధ వ్యాధులను మొదటి దశలో గుర్తించి చికిత్స అందించడం ద్వారా నయం చేయవచ్చు అని వైద్యులు సురేష్ పేర్కొన్నారు.11 పశువులు,45 దూడలకు పరీక్షలు చేశామన్నారు. రైతులు పాల్గొన్నారు.




# మేడారం జాతర లో ప్లాస్టిక్ వాడకండి

- **పర్యావరణాన్ని రక్షించండి**
- **మంత్రి సీతక్క**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా మేడారం జాతర అటవీ ప్రాంతంలో ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా "ప్లాస్టిక్ ను వాడకండి. పర్యావరణాన్ని పరిరక్షించండి" అనే గోడపత్రికలను మరియు "జాతరకు వచ్చే భక్తులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకండి". అనే కరపత్రాలను ఆవిష్కరించారు..

అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం జాతర కు వచ్చే భక్తులు అటవీ ప్రాంతం లో పర్యావరణాన్ని కాపాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాస్, కవర్ల ను ఉపయోగించవద్దని అన్నారు. వాటి వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తాయని అన్నారు. ప్లాస్టిక్ ప్లేట్స్ కవర్లలో వేడి,వేడి ఆహారం తీసుకోవద్దన్నారు. దానివల్ల జీర్ణకోశ వ్యాధులు,క్యాన్సర్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే మేడారం జాతరలో భక్తులు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకుండా గాలి భూమి నీరు ను రక్షించాలన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ , ఎస్పీ రామ్నాథ్ సుధీర్ కేకన్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ , ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, సభ్యులు రాము సేవక్, రవికాంత్, మరియు అటవీ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మేడారం జాతరలో నేతకాని వర్గానికి న్యాయం చేయాలి

- **పాలక మండలిలో ప్రాతినిధ్యం కల్పించాలి**
- **సమ్మక్క–సారక్కలకు సమర్పించే సారె చీరను అధికారికంగా స్వీకరించాలి**
- **సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలంగాణ కుంభమేళాగా ఖ్యాతిగాంచిన మేడారం సమ్మక్క-సారక్క మహా జాతరలో ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న నేతకాని సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించాలని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఈ మేరకు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివాసులతో కలిసి ఏజెన్సీ ప్రాంతాల్లో జీవిస్తూ వచ్చిన తమ సామాజిక వర్గాన్ని నేడు పూర్తిగా విస్మరించడం తీవ్ర అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**చారిత్రక వారసత్వాన్ని విస్మరించవద్దు**

కాకతీయుల కాలం నుంచే ఏజెన్సీ, రిజర్వ్ ప్రాంతాల్లో నివసిస్తూ ఆదివాసి గ్రామాల నిర్మాణంలో నేతకాని సామాజిక వర్గం కీలక పాత్ర పోషించిందని డా. నగేష్ గుర్తు చేశారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సమ్మక్క-సారక్కలు సాగించిన పోరాటంలోనూ తమ వర్గం భాగస్వామ్యంగా ఉందని తెలిపారు. గతంలో వెంకటాపురం మండలం అడవిరంగాపూర్ ప్రాంతానికి చెందిన పసులవారి వంశస్తులైన నేతకాని సామాజిక వర్గం, అమ్మవార్లకు సారె చీర సమర్పించే సంప్రదాయం కొనసాగించిందని, నేడు ఆ చారిత్రక ఆచారాన్ని పక్కనపెట్టడం బాధాకరమని పేర్కొన్నారు.



**రాజకీయ ప్రాతినిధ్యం ఎక్కడ?**

దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర ఉన్నప్పటికీ, నేడు 1/70 చట్టాన్ని బూచిగా చూపి తమ వర్గాన్ని రిజర్వేషన్లకు, రాజకీయ ప్రాతినిధ్యానికి దూరం చేస్తున్నారని ఆయన విమర్శించారు. "ఓట్లు వేయించుకునే నాయకులు, అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలో మా సమస్యలపై మాట్లాడడం లేదు. ఈ నేలలోనే పుట్టి పెరిగిన మాకు హక్కులు కల్పించకపోవడం ప్రభుత్వాల వైఫల్యమే" అని ఆయన దుయ్యబట్టారు.

**ప్రభుత్వానికి డిమాండ్లు**

నేతకాని సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయాన్ని తక్షణమే సరిదిద్దాలని కోరుతూ డా. నగేష్ ఈ క్రింది డిమాండ్లు చేశారు.

మేడారం జాతర పాలక మండలిలో నేతకాని సామాజిక వర్గానికి తగిన ప్రాతినిధ్యం కల్పించాలి.

పూర్వ సంప్రదాయం ప్రకారం నేతకాని వర్గం సమర్పించే సారె చీరను ప్రభుత్వం అధికారికంగా స్వీకరించాలి.

ఏజెన్సీ ప్రాంతాల్లో తమ సామాజిక వర్గ హక్కులను పరిరక్షించాలి.

ఈ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోని పక్షంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని డా. మార్షల్ దుర్గం నగేష్ హెచ్చరించారు.



# కాంగ్రెస్ లోకి మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్

**డిడి9వార్త / రామగుండం జనవరి 11:**

రామగుండంనియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పార్టీలో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన అనంతరం కన్నూరి సతీష్ పలువురు కీలక కాంగ్రెస్ నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్‌ను కలిసి రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. అలాగే మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామిని కలిసి పార్టీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కన్నూరి సతీష్‌మాట్లాడుతూ, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మంచినీటి పైప్ లైన్ మరమ్మత్తు పనులను పరిశీలిస్తున్న... సమితి సింగారం గ్రామ పంచాయతీ సర్పంచ్ & ఉప సర్పంచ్ లు

**మణుగూరు. జనవరి 10 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలో అశోక్ నగర్ లో రోడ్డు విస్తరణ పనులలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న గృహాలకు ఇచ్చిన మిషన్ భగీరథ పైపులు పగలటం వల్ల ఇండ్లకు మంచినీటి సరఫరా ఆగిపోయిందని తెలుసుకుని వెంటనే యుద్ధ ప్రాతిపదికన పైప్ లైన్ మరమ్మతు పనులను దగ్గర ఉండి పూర్తి చేసి మంచినీటి సరఫరా ను పునరుద్ధరించారు. తమ సమస్యను తెలుపగానే వెంటనే స్పందించిన గ్రామపంచాయతీ సిబ్బందికి,ప్రజాప్రతినిధులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,13వ వార్డ్ సభ్యురాలు శారద మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ గణేష్ రెడ్డి , కంగాల వెంకన్న, వెంకటేశ్వర్లు, వినయ్ తదితరులు పాల్గొన్నారు..

# రామగుండంలో అభివృద్ధి కాదు అన్ని కూల్చివేతలే

- **దౌర్జన్య పాలన పోవాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి.**
- **రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కి 'కర్రు కాల్చి..వాత పెట్టాలి'... వ్యాల్ల హరీష్ రెడ్డి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుల**

**డిడి9వార్త / రామగుండం జనవరి 11:**




ఈ రోజు గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో గత రెండేళ్ల కాలంలోరామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడిపోయిందని స్థానిక ఎమ్మెల్యే దౌర్జన్య పాలన కొనసాగిస్తూ కూల్చివేతలు పాలన సాగిస్తున్నారని బి ఆర్ ఎస్,పార్టీ రాష్ట్ర నాయకులు హెచ్ ఆర్,ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆరోపించారు..గత రెండేళ్లలో అక్రమంగా కూల్చివేతలు దౌర్జన్య పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై విమర్శలు చేశారు.ఇక్కడ మాస్టర్ ప్లాన్ ఉండదు ప్రజాభిప్రాయ సేకరణ అసలే ఉండదు. అర్ధరాత్రి బుల్డోజర్లు ఇండ్ల పైకి వచ్చి అక్రమంగా కూల్చివేతలు మాత్రం చేస్తారు. ప్రశ్నిస్తే దౌర్జన్యం చేయడం.. దేశంలో ఎక్కడ లేని విధంగా 46 మైసమ్మ గుళ్ళు కూల్చి తీవ్ర పాపం మూటగట్టుకున్నారని, ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అని ప్రశ్నిస్తే సొంత నిధులు 20 కోట్ల రూపాయలతో హనుమాన్ గుడి కట్టిస్తున్నామని ప్రగల్భాలు వల్లిస్తారు. తన వ్యక్తులతో ప్రశ్నించిన వారిపై దూషిస్తారు. ఇదేనా ప్రజా పాలన అంటూ హరీష్ రెడ్డి ప్రశ్నించారు. ఇక్కడ మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ వారు చెప్పిందే తడవుగా కూల్చివేతలు చేస్తున్నారని ప్రజలకు వివరణ ఇచ్చేందుకు సంబంధిత అధికారులకు మొఖం లేదన్నారు. గత రెండేళ్లుగా కూల్చివేతలు దౌర్జన్యాలు కొనసాగిస్తున్న అధికారులు మాత్రం నోరు మెదపడం లేదన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల ఉసురు పోసుకుంటుంది...!**

ఎన్నికలలో సింగరేణి కార్మికులకు ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు అమలుపరచడం లేదని సొంతింటి కల నెరవేరుస్తానని ఇంతవరకు పట్టించుకోవడంలేదని మారుపేర్ల సమస్యలు పరిష్కరించక పోవడం, కారుణ్య నియామకపు డిపెండెంట్ మెడికల్ బోర్డు నిర్వహణ విషయాలపై ఎమ్మెల్యే నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడం కార్మికుల ఉసురు తాకుతుందని పేర్కొన్నారు.

**ఎన్ టి పి సి బూడిద దందాపై...**

ఎమ్మెల్యే చేస్తున్న అక్రమ బూడిద దందాతో వందలకోట్ల దనార్ధన తీరు, స్థానిక ప్రజల ఉపాధిని కొల్లగొడుతున్న వ్యవహారాన్ని, పోలీసులను అడ్డుపెట్టుకొని చేస్తున్న ఎమ్మెల్యే అరాచకాన్ని రాష్ట్ర రాజధాని హైదరాబాద్, దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆందోళనలతో ఎండగడతామని స్పష్టం చేశారు.2023లో రామగుండంలో ఐటీ టవర్కు 25 కోట్ల రూపాయలు నిధులు అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ మంజూరు చేశారని, ఆ నిధులు ఎక్కడికి పోయాయో ఎమ్మెల్యే తెలుపాలని అన్నారు. గత రెండేళ్లలో రామగుండంలో ఒక్క ఉద్యోగం కూడా రాలేదని, అభివృద్ధి చేస్తున్నామని, కూల్చివేతలతో ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. లక్ష్మీ నగర్ లో ఒక్కో వ్యాపారికి కనీసం ఐదు లక్షల రూపాయలు నష్టం జరిగిందని ఇదేనా అభివృద్ధి అంటే అని ప్రశ్నించారు. 15వేల పొట్ల రూపాయలతో పవర్ ప్రాజెక్టులు తీసుకొస్తామని ప్రగల్బాలు చెబుతున్నారని ఎంతమందికి ఉద్యోగాలు కల్పిస్తారు తెలుపాలని కాలుష్య నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు వివరించాలని అలా కాకుండా వేలకోట్ల రూపాయలు అంటూ ప్రచారంతో పబ్బం గడుపుకోవడం ఆక్షేపనీయమని అన్నారు. ఇప్పటికే పారిశ్రామిక ప్రాంతంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కాలుష్య కోరల్లో చిక్కుకుందని రోజు సగటున ఐదు నుంచి పదిమంది గుండెపోటు, ఊపిరితిత్తులు, క్యాన్సర్, కిడ్నీ సంబంధిత వ్యాధులతో చనిపోతున్నారని ప్రజలను రక్షించుకునేందుకు కాలుష్య నివారణకు చేస్తున్న చర్యలు ఎమ్మెల్యే వివరించాలని పేర్కొన్నారు.పోలీసులు ఎమ్మెల్యే సతీమణికి రాచమర్యాదలు.పోలీసులు అంతర్గాం పాలకుర్తి మండలాల గ్రామాల్లో ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారని ఎమ్మెల్యే సతీమణి ఏ అధికారిక హోదాలో ఉంది అని పోలీసులు ఎస్కార్ట్ గా వ్యవహరిస్తున్నారని హరీష్ రెడ్డి ప్రశ్నించారు. రామగుండంలో రెండేళ్ల కాంగ్రెస్ కూల్చివేతల దౌర్జన్య పాలనను నిరసిస్తూ.. ఎమ్మెల్యే ఆగడాలను అంతమొందించేందుకు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించి మేయర్ సీటు కైవసం చేసుకోవాలని ప్రజలు ధైర్యంగా ఎన్నికల్లో పాల్గొనాలని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు.మాజీ కో ఆప్షన్ మెంబర్ తస్లీమా భాను,మాజీ కార్పొరేటర్లు అయిత శివ,అడ్డాల గట్టయ్య, రవి నాయక్,బొబ్బిలి సతీష్,బక్కి కిషన్,మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, , బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్,మాజీ ఎం పి టీ సి శ్రీనివాస్ మహిళ ఉద్యమకారిణి అనుముల కళావతి, పరుశ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, పోలాడి శ్రీనివాసరావు, అల్లి గణేష్,శ్రీ హరి,బోట్ల పోషం,రవి శంకర్,రొద్ద సంపత్, మోబిన్,రహమాన్,అజార్, గొర్రె నర్సింగ్,గొర్రె శంకర్, అత్తరుదిన్,ఉదయ్, కొండ సురేష్,గోలి ప్రకాష్,కదర్ల శ్రీధర్, పోయిల రవి, అనిల్, అంజయ్య, షరీఫ్,యాదగిరి, చందపాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు లో సోమనాథ్ స్వాభిమాన పర్వమ్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

భారతీయ జనతా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ములుగు మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో ఈ రోజు ములుగు కేంద్రంలోని శివాలయం లో సోమనాథ్ ఆలయం స్వాభిమాన పర్వం2026 సందర్భంగా ప్రత్యేకమైన పూజలు చేయడం జరిగింది.



అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చినటువంటి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం * మాట్లాడుతూ *ఈ వెయ్యి సంవత్సరాల సహనాన్ని పునరుజ్జీవనాన్ని, నిరంతరం నిలబడ్డానికి గుర్తుగా మనం ఈ సంవత్సరాన్ని సోమనాథ్ స్వాభిమాన పర్వంగా జరుపుకుంటున్నామని

1026 జనవరిలో ఘజనీ మహమ్మద్ అమర్ నాథ్ ఆలయంపై దాడిచేసి మందిరాన్ని కూల్చివేశాడు. విశ్వాసం, నాగరికతకు సంబంధించిన ఈ గొప్ప చిహ్నంపై అనాగరిక దండయాత్ర జరిగి 2026 సంవత్సరంకు 1000 సంవత్సరాలు పూర్తవుతుంది. సోమనాథ్ మందిరం ఈ వెయ్యి సంవత్సరాల సహనాన్ని, పునరుజ్జీవనాన్ని, నిరంతరం నిలబడ్డానికి గుర్తుగా మనం ఈ సంవత్సరాన్ని సోమనాథ్ స్వాభిమాన పర్వంగా జరుపుకుంటామని అన్నారు,

1000 సంవత్సరాలు ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ ఆలయం ఇప్పటికీ సగర్వంగా, వైభవోపేతంగా నిలబడింది. సోమనాథ్ వైభవాన్ని పునరుద్ధరించడానికి జరిగిన నిరంతర, సమిష్టి ప్రయత్నాలకు ఇది చిహ్నం. మందిర నిర్మాణం 75వ వార్షికోత్సవం కూడా 2026 లోనే జరుగుతుంది. 1951 మే 11న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో సోమనాథ్ ఆలయాన్ని భక్తులకోసం తెరిచారు. మన ధర్మం యొక్క గొప్పతనాన్ని సోమనాథ్ ఆలయ చరిత్రను వారికి తెలియజేశారు. ఆ తర్వాత ఎన్నో సార్లు దాడులు జరిగినప్పటికీ భారత సాంస్కృతిక స్ఫూర్తిని అస్తిత్వాన్ని దెబ్బ తీయలేకపోయారు. ఏకత్వ భావన మన ప్రజల్లో మరింత బలోపేతం అయ్యింది. సోమనాథ్ చరిత్రలో ఏవిధంగా పోరాడి నిలబడింది అనేది భావితరాలకు తెలిసేలా నిర్వహిస్తున్న సోమనాథ్ స్వాభిమాన పర్వ్ నేడు శుభారంభం కానుంది. భారత సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు సనాతన ధర్మ అస్తిత్వం దాడులకు హింసకు అతీతంగా నిత్య సజీవంగా ఉజ్వలంగా ప్రజ్వరిల్లుతూనే ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూక్యా జవహర్ లాల్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు,జిల్లా కౌన్సిల్ నెంబర్ ఇమ్మడి రాకేష్ యాదవ్, సీనియర్ నాయకులు దొంతి రెడ్డి రవి రెడ్డి గాదం కుమార్, ఎల్కతుర్తి శ్రీహరి,ప్రమోద్ రెడ్డి, అగ్గిమెట్ల శ్రీను,కొమురవెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో చైనా మాంజా అమ్మకాలపై అటవీ అధికారుల తనిఖీ

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం) జనవరి 10:**

గాలిపటాలను ఎగురవేసేందుకు ఉపయోగించే చైనా మాంజా అమ్మకాలపై బయ్యారం అటవీ అధికారులు తనిఖీలు చేపట్టారు.పక్షి జాతులకు ప్రమాదాన్ని కలిగించే సింథటిక్, గాజుతో తయారు చేసిన పదునైన మాంజా ఉపయోగాన్ని ,అమ్మకాలను ప్రభుత్వం నిషేధించిన నేపథ్యంలో బయ్యారం అటవీశాఖ దీనిపై ప్రత్యేక ధృష్టి సారించింది.బయ్యారం మండల కేంద్రంలో అటవీ అధికారులు గాలిపటాలు,మాంజాలు విక్రయించే దుకాణాలను తనిఖీలు చేస్తున్నారు. గాలిపటాలను ఎగురవేసేందుకు కాటన్ మాంజాలను మాత్రమే వినియోగించాలని,ఎంతో పదునుగా ఉండే సింథటిక్, గాజు మాంజా వాడకం వల్ల ఆకాశంలో స్వేచ్ఛగా ఎగిరే పక్షి జాతికి ప్రాణాపాయం ఉంటుందని చెపుతూ అటవీ అధికారులు మాంజా వాడకాలపై అవగాహన కలిగిస్తున్నారు. ప్రమాదకరమైన మాంజా వాడకం వల్ల ఏ ప్రాణికైనా నష్టం జరుగుతుందని, అందువల్ల దానిని తయారు చేయడం, వాడడం, అమ్మడం చేయవద్దని కోరారు. హాని కలిగించే మాంజా వాడకం వల్ల ఎక్కడ పక్షులకు గాయాలైనా అందుకు కారణమైన వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిషేధిత మాంజాకు సంబంధించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రమేష్,ఎఫ్ బిఓ శంకర్,బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్క అండతో కార్యకర్తలను ఆదుకుంటాం..

- **గిరిజన కుటుంబానికి ఆర్థిక సహాయం...**
- **సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి విరాళం...**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంత్రి సీతక్క అండతో ఆపన్న సమయంలో వారికి అండగా ఉంటామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు శని వారం అకినేపల్లి మల్లారం గ్రామ నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన నాగుల ఆదెమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబం ఆర్థికంగా అవస్థలు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న నాసిరెడ్డి సాంబశి వరెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు దూలిపాల బాలకృష్ణతో కలిసి నాగుల ఆదెమ్మ ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆదెమ్మ దశదిన కార్యక్రమం ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు రూ. ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంత్రి సీతక్క సహకారంతో బాధితురాలి కుమారుడు నాగుల రాంబాబు కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇంటి నిర్మానాన్ని సాంబశివరెడ్డి పరిశీలించారు. వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని సాంబశివరెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగుల రాంబాబు నాగేశ్వరరావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న కటుకూరు శేషయ్య బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ తొండపు సంజీవరెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ మోహినుద్దీన్ చెట్టుపల్లి రాజు రవి స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ను కలిసిన జంపన్న

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

హైదరాబాద్ నంది నగర్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కేటిఆర్ ని టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు ముఖ్య జంపన్న మర్యాదపూర్వకంగా కలిశారు.





# ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలి: స్థానికులు

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం) జనవరి 10:**

బయ్యారం మండలం జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధిలోని బంజార తండా గ్రామాన్ని అనుకోని ఉన్న పాఖలేరు నుండి అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.అక్రమ ఇసుక రవాణాపై అధికారులకు రైతులు సమాచారమిచ్చినా పట్టించుకోవడం లేదని,ఆధారాలతో స్వయంగా వాహనాల వీడియోలు,ఫోటోలు తీస్తున్న ఫలితం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

చీకటి పడిందంటే పాఖలేరులో ట్రాక్టర్లతో ఇసుక మాఫియా హల్ చల్ చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.రాత్రికి రాత్రే అక్రమార్కులు అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా ఇసుక తరలిపోవడంతో వ్యవసాయ బోరుబావులు ఎండిపోయి నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు.పూర్తి ఆధారాలతో వీడియోలు,చిత్రాలను చూయించినా ఇసుక దొంగలు ఇసుక రవాణా ఆపడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు,రైతులు కోరుతున్నారు.

# లింగ నిర్ధారణ టెస్టులు చేస్తే చర్యలు తప్పవు

- **వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారం రాథోడ్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జనవరి 10, డిడి9 వార్త**

వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ శనివారం పాల్వంచ పట్టణంలోని శ్రీ గణేష్ నర్సింగ్ హోమ్, పద్మావతి స్కానింగ్ సెంటర్, శ్రీరక్ష హాస్పిటల్, స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసారు. రికార్డులను పరిశీలించారు. చట్ట విరుద్ధంగా స్కానింగ్లు చేసిన, లింగ నిర్ధారణ నిషేధ చట్టం కింద శిక్ష అర్హులు అవుతారని ఆదేశించారు. కాబట్టి రిఫరల్ స్లిప్పు ఉన్నవారికి స్కానింగ్లు చేయాలని సూచించారు. ఆసుపత్రిని లోని వార్డులను, ఆపరేషన్ థియేటర్లను, రక్త పరీక్ష కేంద్రాలను కూడా సందర్శించి వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డెమో నాగలక్ష్మి, హెచ్ ఓ భద్రు, పాల్గొన్నారు.



# అటవీ అధికారుల మజాకా..!

- **మల్లన్న పట్నానికి పందిరి వేయడానికి గుంజలు తెస్తే పైసలియ్యాలా ?**
- **పైసలిస్తేనే పని లేకుంటే కేసులే ?**
- **ఇదేం విడ్డురమో..**
- **వెంకటాపూర్ సెక్షన్, బీట్ అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

అటవీ శాఖ అధికారులు తీవ్ర వాసుళ్లకు పాటుపడుతున్నట్లు తెలుస్తోంది. వెంకటాపూర్ మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో నూతన గృహాలు నిర్మించుకుంటున్న వారి వద్దకు వెళ్లి మామూలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన ఓ సెక్షన్ ఆఫీసర్ తో పాటు ఓ బీట్ ఆఫీసర్ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలుస్తుంది. తాజాగా శనివారం మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్లో నివాసం ఉంటున్న గునిగంటి రఘు మల్లన్న పట్నాలు వేసుకునేందుకు బంధుమిత్రులను ఆహ్వానించారు. ఇదే క్రమంలో ఇంటి ముందు తన పాత కర్రలతో పందిరి వేసుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో అటుగా వెళ్తున్న ఫారెస్ట్ సెక్షన్ బీట్ అధికారులు పాత పందిరి గుంజలను చూశారు. ఇవి ఎక్కడ నుంచి తెచ్చారు చెప్పండి అంటూ వారిని ఇబ్బందులకు గురి చేశారు. 5000 చెల్లించలాని డిమాండ్ చేశారు. ఆ బడిదలు గుంజలు పాతవేనని మొరపెట్టుకున్నప్పటికీ నానా హంగామా సృష్టించారు. ఈ క్రమంలో చుట్టుపక్కల వారు గుమ్మిగుడి ఆ హంగామాను ఫోటోలు వీడియోలు చిత్రీకరించారు. ఈ గొడవ ఎటువైపు వెళుతుందోనని భావించిన అటవీశాఖ సెక్షన్ బీట్ అధికారులు తిరిగి సోమవారం రసీదు పట్టుకుని వస్తాం అదే రోజు పైసలు చెల్లించాలని హుకుం జారీ చేస్తూ చల్లగా అక్కడి నుంచి జారుకున్నారు. ఈ ఇద్దరి అటవీశాఖ అధికారుల తీరుపై మండల కేంద్రంలో చేర్చాని అంశంగా మారింది. అమాయక ప్రజల నుంచి అక్రమంగా పైసలు వసూలు చేస్తున్నట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ నలుగురు గమ్మి కూడకపోతే బలవంతంగా రూ. 5000 తీసుకునేవారని ఇప్పటికైనా అటవీశాఖ ఉన్నత అధికారులు స్పందించి నానా హంగామా సృష్టించిన సెక్షన్ బీట్ అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# కోదండ రామాలయ కమిటీకి ఎన్ఆర్ఐ దంపతుల దాతృత్వం

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం) జనవరి 10:**

ఎన్ఆర్ఐ దంపతులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. బయ్యారం మండలం సత్యనారాయపురం గ్రామ వాస్తవ్యులు

ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నా కోనేరు దైవాదీనంవెంకటేశ్వరరావు దంపతులు కోదండరామాలయ కమిటీ కి లక్ష రూపాయలు అందజేశారు.రామాలయ అభివృద్ధి, దాని అనుబంధంగా ఉన్న ఫంక్షన్ హాల్ అభివృద్ధికి తమ వంతు సహాయంగా

ఒక లక్ష రూపాయలు విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు.దైవాదీనంవెంకటేశ్వరరావులను కమిటీ తరపున శాలువాతో ఘనంగా సత్కరించి వారి కుటుంబ సభ్యులకు శ్రీ కోదండ సీతారామంచంద్ర స్వామి అనుగ్రహం,ఆశీస్సులు ఉండాలని దేవాలయ కమిటీ తరపున వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిరాంజి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

**డిడి9వార్త / పెద్దపల్లి జనవరి 11:**

18న ఖమ్మం లో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలి. సిపిఐ మాజీ ఎమ్మెల్యే మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి. ఎర్రజెండాలతో ఎరుపెక్కిన పెద్దపల్లి. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన జిరాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ మాజీ ఎమ్మెల్యే మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం నేతృత్వంలో పెద్దపల్లి కేంద్రంలోనీ జూనియర్ కళాశాల గ్రౌండ్ నుండి ఎర్రజెండాలతో వందలాది మంది సిపిఐ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం సిరి ఫంక్షన్ హాల్లో సభను నిర్వహించారు .ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ మాజీ ఎమ్మెల్యే మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్ హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై 100 సంవత్సరాలు




పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ముగింపు బహిరంగ సభ జనవరి 18న ఖమ్మంలో సభ ఏర్పాటు చేస్తున్నట్లు దానిని జిల్లాలోని పార్టీ ప్రజా సంఘాలు ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో జరిగే అనేక పోరాటాలకు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించిందని నాటి స్వతంత్ర పోరాటం నుండి నేటి వరకు ప్రతి పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర ప్రధానంగా ఉందని వారు అన్నారు. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మూడోసారి గెలిచిన బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జిరాంజీ అనే పేరుతో చట్టం చేసి గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇచ్చే పరిస్థితి ఉంటే నేడు దాన్ని 60 శాతానికి కుదించి మిగతా 40 శాతం రాష్ట్రమే భరించుకునే విధంగా చట్టాన్ని చేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం లేకుండా చేయాలనే కుట్రలు పన్నుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ దేశంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ 44 చట్టాలు ఉంటే నాలుగు కోట్లుగా విభజించి దుర్మార్గపు పాలన చేస్తున్న మోడీ ప్రభుత్వం జిరాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఆపరేషన్ కగారి పేరిట దుర్మార్గంగా నక్సల్స్ ను ఎన్కౌంటర్ చేస్తూ ఆదివాసీలను సైతం అతి క్రూరంగా చంపుతూ ఫలానా డేట్ వరకు దేశంలో ఒక్క మావోయిస్టు కూడా లేకుండా చేస్తామని అనంతరం అర్బన్ నక్సల్స్ అంతం కూడా చేస్తామని బహిరంగంగా ప్రకటించడం అంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లు అంటూ దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం చేస్తూ ఎల్ఐసి లాంటి సంస్థల నిధులను కార్పొరేట్లకు దారతత్వం చేసి దుర్మార్గపు పాలన చేస్తున్నారని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీకి గత వైభవం తీసుకురావడానికి సిపిఐ శతాబ్ది ఉత్సవాల వేదికగా జిల్లాలో ఘనంగా ఏర్పాటు చేయడంతో పాటు రేపు 18న ఖమ్మం లో జరిగే సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోసిక మోహన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.కనకరాజు,తాళ్లపల్లి మల్లయ్య ,కడారి సునీల్, మడ్డి ఎల్లయ్య, మార్కపురి సూర్య, తాళ్లపల్లి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పూసాల రమేష్, బాలసాని లెనిన్, రేణిగుంట్ల ప్రీతం, ఆరేపల్లి మానస్, కల్లేపల్లి నవీన్, కన్నం లక్ష్మీనారాయణ, మాటేటి శంకర్,శనిగరపు చంద్రశేఖర్, రాజారత్నం, ఆసాల రమ, తొడుకునూరి రమేష్ కుమార్, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# గట్టమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న సివిల్ న్యాయమూర్తి యం.సాయికుమార్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గట్టమ్మ గట్టమ్మ దేవాలయాన్ని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దర్శించుకున్నారు. మేడారం పర్యటనలో భాగంగా అమ్మవారిని దర్శించుకున్న న్యాయమూర్తికి, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి ఒడిలో వెలసిన గట్టమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, వి అమ్మవారిని నమ్మే ప్రజలందరికీ ఆ తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.



# కోడిపందాలు,పేకాట వంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరంగా కఠిన చర్యలు : ఎస్పీ రోహిత్ రాజు

- **జిల్లాలోని సరిహద్దు పోలీస్ స్టేషన్ల పరిధిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు**

**మణుగూరు. జనవరి 10**
**(డి డి 9వార్త)**

పేకాట,కోడిపందాలు నిర్వహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం తన కార్యాలయం నుండి ఒక ప్రకటనను విడుదల చేశారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.నిరంతర వాహన తనిఖీలు,సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించబడిన కొన్ని ప్రదేశాలలో గస్తీని ముమ్మరం చేయడం జరిగిందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్,ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దుగా గల జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పనిచేసే అధికారులకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు.పట్టుబడిన నిందితులపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులందరికి ఆదేశాలివ్వడం జరిగిందన్నారు.అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు



వారికి సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు.

# మహాయజ్ఞంగ మేడారం పనులు..!!

- **గిరిజన సంప్రదాయం,,గొట్టు గోత్రాలు,,**
- **5నిమిషాల్లో దేవతల దర్శనం కలిగె విధంగాఉంటుంది,,**
- **అడుగడుగున భక్తులకు రక్షణ ఆహ్లాదమైన గాలి,,,**
- **ప్రపంచ ఎల్లలు దాటాటె విధంగా,,**
- **గిరిజనులు,,అధికారుల కృషి,,**
- **చారీత్రాత్మకంగా నిలవాలని పట్టుదల,,,**
- **మంత్రిసీతక్క ఎల్లవేళ సేవలం దించిన కృషిఫలితమె,,,**



**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త జనవరి 10**

మేడారం మహాజాతరకు ఈసారీ అత్యంత వైభవంగ నిర్వహించాలని నిర్వహించారు గిరిజన సంప్రదాయం,, సంస్కృతి ఉట్టిపడేవిధంగా గద్దెలనిర్మాణం చేశారు పూర్వకాలం సంప్రదాయం ఆచారవ్యవహారాలు రాబోయె తరాలకు తెలిసెవిధంగా ఉండాలని చిత్రకళలను రూపొందించారు, గొట్టు,,గోత్రాలు, పుట్టుపూర్వోత్రాలు మరొక వేయ్యేండ్లు నిలవాలని నిర్ణయించారు, ఆ చిత్రాలను చూస్తె అబ్బురపడేవిధంగా ఉన్నాయి, చరిత్రపుటల్లొ నిలిచెవిధంగా, పనులు మూడు నెలలుగా అభివృద్ధి పనులు చేస్తున్నారు, ఓయజ్ఞం వలెనె చేస్తున్నారు, మేడారంలో చేపట్టిన పనుల్లో ఆర్ అండ్ బి అధికారుల సేవలు మరువలేని విధంగా కృషిచేశారు,

**దేవతల దర్శనంలో ఎంతో సౌలభ్యం,,!!**

భక్తులకు దేవతల దర్శనంలో భక్తులకు ఈసారీ ఎంతొసౌలభ్యం కల్పించారు క్యూలైన్లు వెడల్పుగా ఉంటాయి ఎండుగడ్డి తగలకుండా ప్యానల్ ఏర్పాటుచేశారు భక్తులకు ఎలాంటి వత్తిడిలేకుండా దర్శనంసులువుగా చేసుకుని భయటకు కొద్దినిమిషాల్లోనె వెల్లవచ్చును, గతంలొ జరిగిన పొరపాట్లను దృష్టిలొ పొట్టుకుని మళ్లీ జరుగకుండా ఈసారీ ముందస్తుగా చర్యలుచేపట్టారు,

**చారీత్రాత్మకఘట్టంగా చరిత్ర లొ నిలవాలె,,,!!**

మేడారం మహజాతరకు చేపట్టిన అభివృద్ధి పనులు చరిత్రలొ నిలిచిపోయి ప్రపంచ ఎల్లు దాటేవిధంగా ఖ్యాతి గడిస్తాయి ఖండంతరాల్లొ వ్యాప్తి చెందాలని నిర్ణయిం చారు, గద్దెల పునర్మాణ పనులు ఆ విధంగా చెక్కబడి ఉన్నాయి గిరిజన సంప్రదాయం,,సంస్కృతి ,గొట్టు గోత్రాలు తుపాకుల గ్రంథాలను వెతికి దొరకబట్టి వాటిపై పరిశోదన చేసినఘనత కామారం పరీశోదన రీసేర్చికమిటి ఘనతగా నిలిచింది, ఎనిమిది రాష్టాలను పర్యటించి అక్కడనివశించె ఆదివాసీలను కలిసివారిసంస్కృతి,,గొట్టు గోత్రాలను తెల్సుకున్నారు ఆ పరీశోథన పలుతమే డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ ఆద్వర్యంలొ ఈరీసెర్చి యువకుల పరశీలనలొ వెలుగులోకి వచ్చాయి,,

**సీతక్క సేవలు,,కృషిఅభివృ ద్ధి ఎంతొగొప్పది,,,!!**

మంత్రి సీతక్క మదిలో మెథిలిన ఈ గొప్పవిషయమె ఈ గద్దెల పునంనిర్మాణం అభివద్ధి పనులుగా నిలిచాయి ఆమె కృషి ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి సి ఎం రేవంత్ రెడ్డిని ఓప్పించారు, అందుకు అనుగుణంగా దూరపుచూపుతొ ఆలోచనచేసి అందుకుకావలసిన నిధులను సమకూర్చి కాంగ్రెసుప్రభుత్వం చరిత్రలొ నిలిచిపోయెవిధంగా గద్దెలనిర్మాణం చేపట్టింది ఇందులొ పూర్తిగా సూతక్క సేవలు కృషి ఎంతొ ఉంది ఓ యజ్ఞం వలెనె అభివృ ద్ధిసాగింది సీతక్క కృషిలేకపోతె గద్దెలపు నంనిర్మాణం లేనేలేదు స్థిరాస్తిసీతక్కపేరునిలిచిపోతుంది, దేశవ్యాప్తంగాకాకుండాప్రపంచవ్యాప్తంగా సీతక్కపేరునిలబడుతుందంటున్నారు,,



## మణుగూరులో మురికి కాలువలపై ప్రజల ఆగ్రహం

**మణుగూరు, జనవరి 9, డిడి9 వార్త**

మణుగూరు మండలం రాజీవ్ గాంధీ నగర్, రాధిక స్కూల్ పరిసరాల్లోని మురికి కాలువల సమస్యపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు పంచాయతీ అధికారులకు ఫిర్యాదులు చేసినా సమస్య పరిష్కారం కాకపోవడంతో ఇది ప్రజల ఆరోగ్యంపై జరుగుతున్న నిర్లక్ష్యంగా మారిందని ఆరోపిస్తున్నారు. దుర్వాసన, దోమల బెడద, అంటువ్యాధుల ముప్పు పెరుగుతున్నా అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 12వ తేదీ సోమవారం లోపు కాలువలను శుభ్రం చేయకపోతే సింగారం పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూణే సరోజతో పాటు సభ్యులు కోరి శ్యామల, కన్నాపురం వసంత, రేణుక, బాడిష పార్వతి, సౌజన్య డాకూరి పాల్గొన్నారు.

# సింగరేణి సేవా భవన్, సేల్స్ కౌంటర్ షాపుల ప్రారంభం

- **మహిళా సాధికారత దిశగా అడుగు – ప్రారంభించిన సేవా అధ్యక్షురాలు మాలతీ సూర్యనారాయణ**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 10 (డిడి9 వార్త):**

ఆర్జీ-1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ అధ్యక్షతన, సి.యస్.పి కాలనీ కూరగాయల సంత వద్ద నూతనంగా నిర్మించిన సింగరేణి సేవా భవన్ మరియు సేల్స్ కౌంటర్ షాపుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సేవా అధ్యక్షురాలు, డైరెక్టర్ ఆపరేషన్స్ సతీమణి ఎల్. మాలతీ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి సేవా భవన్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. విశిష్ట అతిథులుగా డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ సతీమణి కె. విజయ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఐ అండ్ ఈ సతీమణి ఎం. పద్మ తిరుమలరావు, రెస్క్యూ జీఎం సతీమణి వాణి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు అతిథులకు ఘనంగా స్వాగతం పలికి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి సేవా భవన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎల్. మాలతీ సూర్యనారాయణ మాట్లాడుతూ..., సింగరేణి సేవా సమితి ద్వారా మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. మహిళలు తయారు చేసే హ్యాండీక్రాఫ్ట్ ఉత్పత్తులను సేల్స్ కౌంటర్ల ద్వారా విక్రయించుకోవడం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ పెద్ద ఎత్తున వృత్తి శిక్షణలు అందిస్తూ మహిళల స్వావలంబనకు తోడ్పడుతోందని అన్నారు. ఆర్జీ-1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ మాట్లాడుతూ... గతంలో ఉన్న సేవా భవన్‌ను విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సింగరేణి



హైస్కూల్‌కు అందించామని తెలిపారు. ప్రస్తుతం సి.యస్.పి కాలనీ వద్ద మరింత సౌకర్యాలతో కొత్త సేవా భవన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగ యువతులు, మహిళలకు వృత్తి శిక్షణలు ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. మార్కెట్‌కు సమీపంలో ఉండటం వల్ల తయారైన ఉత్పత్తులను సులభంగా విక్రయించుకునే అవకాశం ఉంటుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో యస్.ఓ టు జీఎం కె. చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి పేరుమాళ్ల శ్రీనివాస్, సేవా కోఆర్డినేటింగ్ అధికారి హన్మంతరావు, సీనియర్ పీవో శ్రావణ్ కుమార్, సిఎంఓ కార్పొరేట్ నీరజ కిరణ్ రాజ్ కుమార్, ఆర్జీ-1 సేవా సెక్రటరీ బీనాసింగ్, లేడీస్ క్లబ్ సెక్రటరీ శిరీష, జాయింట్ సెక్రటరీ రజిత, స్పోర్ట్స్ సూపర్వైజర్ హెచ్. రమేష్, సేవా కోఆర్డినేటర్ మేడి తిరుపతి, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## మళ్ళీ పంజా విసురుతున్న చలి పులి..

- **ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణ శాఖ..**
- **తెల్లవారుజాము, రాత్రి సమయాలలో ప్రయాణాలు శ్రేయస్కరం కాదు**

**మణుగూరు. జనవరి 10 (డి డి 9వార్త)**

గత కొన్ని రోజుల క్రితం వరకు చలి నుంచి కాస్త ఉపశమనం పొందిన తెలుగు రాష్ట్రాల ప్రజలకు చలి తీవ్రత మరల పెరగడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రానున్న రోజుల్లో వాతావరణం పూర్తిగా మారిపోతుందని జనవరి 15 వరకు రెండో విడత శీతల గాలులు బలంగా వీస్తాయి అని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని, ఉదయం వేళ దట్టమైన పొగమంచు, పగటి పూట మబ్బులు ఆవరించి ఉష్ణోగ్రతలు పడిపోతాయి అని వారు తెలిపారు. మేఘావృతమై,పొగమంచు కమ్మెయడం తో రహదారులపై విజిబిలిటీ తగ్గి వాహనదారులకు ఇబ్బందులు ఎదురై ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అవసరమైతే తప్ప తెల్లవారుజాము, మరియు రాత్రి పూట ప్రయాణాలు చేయవద్దని సూచించారు.

ప్రతి ఒక్కరూ ఉన్ని దుస్తులు ధరించాలని,చిన్నపిల్లలు,వృద్ధులు ఆరుబయట తిరగరాదని, శ్వాస సంబంధిత, మరియు దీర్ఘకాల వ్యాధులున్న వారు జాగ్రత్తగా ఉండాలని వీలైనంత వరకు ఇంట్లోనే ఉండి పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు ప్రజలకు తెలియజేస్తున్నారు.



## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**మణుగూరు, జనవరి 10, డిడి9 వార్త**

మణుగూరు మండలం రామానుజవరం గ్రామ పంచాయతీలో సింగరేణి ఏరియాలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.డి. రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు, షుగర్, బీపీ పరీక్షలతో పాటు అనేక రకాల వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరం ఏర్పాటు చేయగా, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## నూతనంగా ఎన్నికైన

### ప్రజాప్రతినిధులకు ఘన సత్కారం..

- **ముఖ్య అతిధులుగా పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే పాయం...**
- **తోగ్గుడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం. కృష్ణ దంపతులను సన్మానించిన పొంగులేటి**

**మణుగూరు. జనవరి 10 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం లోని ఏడూర్ల బయ్యారం గ్రామంలోని జివిఆర్ ఫంక్షన్ హాల్లో నూతనంగా ఎన్నికైన, కాంగ్రెస్ బలపరచిన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు అందరికీ ఘనంగా సన్మానకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను వారి కుటుంబ సభ్యులతో కలిపి ఘనంగా సత్కరించారు. అందులో భాగంగా మణుగూరు మండలం లోని తోగ్గుడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం. కృష్ణ దంపతులను సన్మానించి నూతన వస్త్రాలను అందజేశారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామ స్థాయి పాలన బాగుంటేనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని ఆయన అన్నారు.సర్పంచులు, వార్డు సభ్యులు ప్రజలకు దగ్గరగా ఉండే ప్రజాప్రతినిధులని, వారి కృషి వల్లే ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరుతాయని ఆయన తెలిపారు.మొత్తానికి జివిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ, గ్రామ స్థాయి పరిపాలనకు మరింత బలాన్ని చేకూర్చినట్లు అయింది.

ఈ కార్యక్రమంలో ఎంపీ పోరిక. బలరాం నాయక్,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం.వెంకటరావు,అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుళ్ళూరు.బ్రహ్మయ్య మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటు లో ఉండేది ఆర్ ఎం పి లే

- **పరిధి లోనే సేవలు అందించండి**
- **ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**




**అశ్వారావుపేట: (డిడి 9 వార్త)**

గ్రామీణా ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించేది ఒక్క ఆర్ ఎం పి లే అని అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. శనివారం అశ్వారావుపేట పట్టణం లోని లహరి ఫంక్షన్ హాలో జరిగిన టి ఎస్ ఆర్ ఎం పి వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారే ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరించారు. ఆర్ ఎం పి డబ్ల్యు ఏ అశ్వారావుపేట మండల అధ్యక్షులు షేక్ ఉస్మాన్ (బాబా) అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ గ్రామాల్లో అర్ధరాత్రి అప రాత్రి అనే తేడా లేకుండా ఎవరు పిలిచిన వెళ్ళి వైద్యం అందిస్తూ వారి మన్ననలు పొందుతున్నారని అన్నారు. ఎవరో కొద్ది మంది తమ పరిధులు దాటి వైద్యం చేస్తున్నారని, అటువంటి వైద్యాలు చేయవద్దు అని, రిస్క్ తీసుకోవద్దని తెలిపారు. ఆర్ ఎం పి లు ఎన్నికల్లో ఎంతో తోడ్పాటును అందించారని అన్నారు. ఆర్ ఎం పి ల సమస్య పై ప్రభుత్వం తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అందరూ ఏకతాటిపై ఉండి ముందుకు సాగాలని కోరారు. అనంతరం అసోసియేషన్ జిల్లా బాధ్యులు మాట్లాడుతూ ఐ ఎమ్ సీ దాడులు ఎక్కువ అయ్యాయని, ఆర్ ఎం పి ల్లో ఉన్న సంఘాల ఒక్కటై ఉద్యమించాలన్నారు. భవిషత్ లో ఆర్ ఎం పి ల వైద్యాలు చేసే పరిస్థితి కూడా ఉండదని, దీనికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, తుమ్మా రాంబాబు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సంఘం నాయకులు బండి కొమరయ్య, శ్రీనివాస రావు, చిన్ని, రమేష్, దమ్మ పేట మండల అధ్యక్షులు వాహెబ్, ఆర్ ఎం పిలు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**భూపాలపల్లి జనవరి 10 ( డిడి 9 వార్త )**

సంక్రాంతి సెలవుల్లో దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సంకీర్త్ అన్నారు. శనివారం నాడు ఆయన విలేకరుల తో మాట్లాడుతూ రానున్న సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా జిల్లా లోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, కాలనీలు, ఒంటరిగా ఉన్న ఇళ్ల పరిసరాల్లో పోలీస్ గస్తీని మరింత పటిష్టం చేసినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ, బీట్ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసి,



అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం వంటి వాటిని ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్ లలో భద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగువారికి, గ్రామ పెద్దలకు సమాచారం ఇవ్వడంతో పాటు, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు ముందుగానే తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు. సంక్రాంతి సెలవుల సమయంలో దొంగతనాలతో పాటు చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల చోరీలు, ఇళ్లలోకి చొరబడి నేరాలకు పాల్పడే ప్రయత్నాలనుఅడ్డుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. గతంలో నేరాలు నమోదైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక నిఘా, మరియు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామీణప్రాంతాల్లో రాత్రి వేళల్లో సరైన వీధి లైటింగ్ ఉండేలా ప్రజలు చూసుకోవాలని, సీసీటీవీ కెమెరాలు ఉన్న వారు అవి సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఇళ్ల చుట్టూ తిరుగుతూ సమాచారం సేకరిస్తున్నట్లు అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే పండుగల సమయంలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంతో పాటు వాహనాలకు తాళాలు సరిగా వేసుకోవాలని ఆయన సూచించారు. సంక్రాంతి పండుగల సమయంలో పోలీస్ శాఖ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఏవైనా అత్యవసర పరిస్థితులు లేదా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల అప్రమత్తత, పోలీస్ శాఖ సహకారంతోనే జిల్లా వ్యాప్తంగా నేరరహిత వాతావరణంలో శాంతియుతంగా, సురక్షితంగా సంక్రాంతి పండుగలను జరుపుకోవచ్చని ఆయన సూచించారు.

## హరిపురంలో విద్యుత్ అధికారుల ప్రజా బాట – రైతు పొలం బాట

**మంథని, జనవరి 10 (డిడి 9 వార్త)**

ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో విద్యుత్ సమస్యలపై అవగాహన కల్పించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట-రైతు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెంగనిసమత తిరుపతి పాల్గొని రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా రైతులు తమ పొలాల్లో ఎదురవుతున్న విద్యుత్ సరఫరా లోపాలు, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు, తీగల మరమ్మత్తులు వంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు వెంటనే పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు




సభ్యులు, రైతులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి సూచనలు అందించారు. గ్రామంలో నిరంతర విద్యుత్ సరఫరా కోసం సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.




# నల్ల బెల్లం సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులకు రిమాండ్

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 10:**

నల్ల బెల్లం సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను రిమాండ్ కు తరలించినట్టు ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు మహబూబాబాద్ మండలంలోని కురవి రైల్వేగేటు, అనంతారం, కురవి మండలంలోని పిల్లిగుండ్ల తండ రైల్వే గేటు ప్రాంతాలలో నిర్వహించిన దాడులలో నల్ల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నట్టు సిఐ తెలిపారు. ట్రైన్ ద్వారా బెల్లం రవాణా చేసి సారాయి తయారు చేస్తూ, ఆ సారాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 80 కేజీల నల్ల బెల్లం,5 లీటర్ల సారాయినీ, ఒక హోండా యాక్టివా ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. నిజ్జు, దేశు అనే ఇద్దరు వ్యక్తులను కోర్టు లో హాజరు పరచగా జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాలు: పెద్దపల్లిలో 2000 మందితో భారీ కార్మిక ర్యాలీ

- **డప్పు చప్పుళ్లు, కళాకారుల ఆటపాటలతో నగరమంతా ఎరుపు మయం – ర్యాలీలో పాల్గొన్న శ్రామికులు, కష్టజీవులు**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 10 (డిడి9 వార్త):**

సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ పెద్దపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో 2000 మందికి పైగా శ్రామికులు, కష్టజీవులు, పేద ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, కళాకారుల ఆటపాటలతో నగరమంతా ఎరుపు జెండాలతో నిండిపోయి ఎరుపు మయంగా మారింది. ఈ ర్యాలీకి ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్లు నాయకత్వం వహించారు. కార్మిక హక్కులు, సామాజిక న్యాయం, పేదల సంక్షేమమే లక్ష్యంగా సిపిఐ పార్టీ గత శతాబ్ద కాలంగా సాగించిన పోరాటాలను ఈ సందర్భంగా నేతలు గుర్తు చేశారు.

**ర్యాలీలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ...**

దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి కార్మిక ఉద్యమాల వరకు సిపిఐ పార్టీ కీలక పాత్ర పోషించిందని, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన ఏకైక పార్టీ సిపిఐ అని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ఎదుర్కొనేందుకు ఐక్య పోరాటాలు అవసరమని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ నగరంలోని ప్రధాన వీధుల గుండా సాగి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించింది. పెద్ద సంఖ్యలో ఏఐటీయూసీ కార్యకర్తలు, సిపిఐ నాయకులు, కళాకారులు, యువకులు, మహిళలు పాల్గొని శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేశారు.




# గ్రామపంచాయతీ కార్మికా... మీకు ఒక వందనం





**పినపాక, జనవరి 10 (డి డి9 వార్త) ఆర్సి:**

పినపాక, మండలంలోని ఏడుళ్ళ బయ్యారం అండర్-17 జాతీయ కబడ్డీ పోటీల విజయానికి మైదానంలో ఆటగాళ్ల శ్రమ ఎంత ముఖ్యమో, ఆ విజయానికి వెనుక కనిపించకుండా పనిచేసిన గ్రామపంచాయతీ కార్మికుల కృషి కూడా అంతే కీలకం. పోటీల నిర్వహణ సందర్భంగా ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో పరిశుభ్రతను నిలబెట్టడంలో పంచాయతీ కార్మికులు చూపిన అంకితభావం అందరి ప్రశంసలను పొందింది. ఉదయం తొలిప్రహరంనుంచి రాత్రి వరకు అలసటను లెక్కచేయకుండా మైదానాలు, రహదారులు, ఆటగాళ్లు నివసించే ప్రాంతాలు, ప్రేక్షకులు చేరే మార్గాలు శుభ్రంగా ఉంచడంలో వారు కీలక పాత్ర పోషించారు. చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోకుండా వెంటనే తొలగించడం, మురుగు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవడం, శుభ్రతపై నిరంతర పర్యవేక్షణ చేయడం వంటి పనులు నిశ్శబ్దంగా సాగాయి. ఈ క్రమశిక్షణ వల్లే జాతీయ స్థాయి పోటీలకు వచ్చిన అతిథులు, క్రీడాకారులు పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. “శుభ్రమైన వాతావరణం ఉంటేనే క్రీడల్లో నిజమైన ఉత్సాహం కనిపిస్తుంది” అని పలువురు ప్రశంసించారు. సాధారణంగా వెలుగులోకి రాని ఈ కార్మికుల సేవలు పోటీల విజయానికి పునాదిగా నిలిచాయి. కాబట్టి ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఒక వందనం. వారి కృషి సమాజానికి ఆదర్శం...

# ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

- **-వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి..**
- **-పేదల కడుపు నింపే లక్ష్యంతో అమల్లోకి తెచ్చిన ఇలాంటి పథకం ప్రపంచంలో ఎక్కడా లేదు..**
- **-భూపాలపల్లిలో విలేకరుల సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**



**భూపాలపల్లి,జనవరి 10 ( డిడి 9 వార్త )**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి, వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాడు జరిగిన విలేకరుల సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఉపాధిని దెబ్బతీయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రచేస్తోందన్నారు. పేదల కడుపు నింపే లక్ష్యంతో అమల్లోకి తెచ్చిన ఇలాంటి పథకం ప్రపంచంలో ఏ దేశంలో లేదన్నారు. గాంధీ పేరును తొలగించి ఆయన ప్రతిష్ఠను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలు రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేని యెడల పోరాటాన్ని ఉదృతంచేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలన్న ఎమ్మెల్యే జీఎస్సార్ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తాను చాటేలా, ప్రతీ ఒక్క కార్యకర్త అంకితభావంతోపనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ రెండేళ్ల కాలంలో భూపాలపల్లి మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే మన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. గత పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల్లో సాధించిన పురోగతిని ప్రజలకు వివరించాలన్నారు.నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ముందుకువెళ్లాలని సూచించారు. క్రమశిక్షణ, ఐక్యతతో ముందుకెళ్తే మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడిగా భూక్య భద్రు నాయక్

**బోనకల్,జవనరి10,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బోనకల్ కాంగ్రెస్ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులుగా భూక్య భద్రు నాయక్ ను కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి గెలిచిన 14 గ్రామాల సర్పంచ్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,శనివారం నుండి భద్రు నాయక్ ఆ సంఘం అధ్యక్షులుగా కొనసాగనున్నట్లు మండల అధ్యక్షులు గాలి దుర్గారావు తెలిపారు,నూతనంగా సర్పంచుల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన భద్రుకు సీనియర్ నాయకులు కిషోర్ బాబు, రాయన్న పేట సర్పంచ్ కర్నాటి రామ కోటేశ్వరరావు,వివిధ గ్రామాల సర్పంచులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భద్రు మాట్లాడుతూ సర్పంచుల సమస్యల కోసం కృషి చేస్తానని తెలియజేశారు. మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, ఎర్రంశెట్టి సుబ్బారావు ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.







# 69వ అండర్–17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలు చివరి దశకు

- **సెమీఫైనల్‌కు అర్హత సాధించిన జట్లు**

**పినపాక, జనవరి 10,( డి డి 9 వార్త)**

పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం గ్రామంలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ అండర్-17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలు చివరి అంకానికి చేరుకున్నాయి. శనివారం నిర్వహించిన ప్రీ క్వార్టర్ ఫైనల్స్, క్వార్టర్ ఫైనల్స్ ఉత్కంఠభరితంగా సాగగా, విజయం సాధించిన జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధించాయి.

శనివారం జరిగిన ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచుల్లో విద్యా భారతి జట్టుపై పంజాబ్ జట్టు 57-56తో విజయం సాధించింది. రెండో మ్యాచులో కేరళపై తెలంగాణ జట్టు 62-44తో గెలుపొందింది. మూడో మ్యాచులో ఆంధ్రప్రదేశ్‌పై ఉత్తరప్రదేశ్ జట్టు 70-44తో విజయం సాధించింది. నాలుగో మ్యాచులో గుజరాత్‌పై పుదుచ్చేరి జట్టు 49-44తో గెలిచింది. ఐదో మ్యాచులో మణిపూర్‌పై రాజస్థాన్ జట్టు 55-37తో విజయం సాధించింది. ఆరో మ్యాచులో సీబీఎస్ఈపై కర్ణాటక జట్టు 63-44తో గెలుపొందింది. ఏడో మ్యాచులో మధ్యప్రదేశ్‌పై హర్యానా జట్టు 67-33తో విజయం సాధించింది. ఎనిమిదో మ్యాచులో మహారాష్ట్రపై తమిళనాడు జట్టు 53-40తో గెలిచింది.

మధ్యాహ్నం జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచుల్లో పంజాబ్‌పై తెలంగాణ జట్టు 68-46తో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. పుదుచ్చేరిపై ఉత్తరప్రదేశ్ జట్టు 69-45తో గెలిచి సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. తమిళనాడుపై హర్యానా జట్టు 51-50తో స్వల్ప తేడాతో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది.

ఆదివారం సెమీఫైనల్ మరియు ఫైనల్ మ్యాచులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు....

# విశ్వ హిందీ దినోత్సవం సందర్భంగా ఎన్‌టీపీసీ రామగుండంలో హిందీ వర్క్‌షాప్

- **జర్నలిస్టులు, ఎన్‌టీపీసీ ఉద్యోగులకు హిందీ భాష వినియోగంపై ప్రత్యేక శిక్షణ**
- **అధికారిక, సాంకేతిక పనుల్లో హిందీ వినియోగంపై నిపుణుల మార్గదర్శనం**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 10 (డిడి9 వార్త):**

విశ్వ హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్‌టీపీసీ రామగుండంలో హిందీ వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌ను రెండు విడతలుగా నిర్వహించగా, కేంద్ర హోంశాఖ అధికార భాష విభాగం కన్సల్టెంట్‌గా సేవలందిస్తున్న కేవల్ కృష్ణన్ (మాజీ శాస్త్రవేత్త - నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్, ఎన్ఐసి) ముఖ్య వక్తగా పాల్గొన్నారు.

మొదటి సెషన్‌ను స్థానిక జర్నలిస్టుల కోసం నిర్వహించగా, మీడియా రంగంలో హిందీ భాష సమర్థవంతమైన వినియోగం, ప్రాధాన్యతపై ఆయన విశదంగా వివరించారు. ఈ కార్యక్రమానికి హెచ్ఆర్ విభాగాధిపతి బిజోయ్ కుమార్ సిక్దార్ హాజరయ్యారు. రెండో సెషన్‌ను ఎన్‌టీపీసీ రామగుండం ఉద్యోగుల కోసం నిర్వహించగా, ఈ కార్యక్రమా



నికి కార్యనిర్వాహక డైరెక్టర్ (ఆర్ అండ్ టీ) చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సెషన్‌లో అధికారిక, సాంకేతిక పనుల్లో హిందీ భాషను ఎలా ప్రాయోగికంగా వినియోగించాలోపై అవగాహన కల్పించారు. ఈ హిందీ వర్క్‌షాప్ ద్వారా ఎన్‌టీపీసీ రామగుండంలో అధికార భాషహిందీ వినియోగాన్ని ప్రోత్సహించడంలో ఇది ఒక ప్రశంసనీయమైన ముందడుగుగా నిలిచింది.

# మనాలి ఠాకూర్ కు పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ

- **సేవా సంకల్పానికి చిరునామా... ప్రజాసేవలో ముందుండే మనాలి ఠాకూర్‌కు హృదయపూర్వక అభినందనలు**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి10 (డిడి9 వార్త):**


రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి, సేవాభావం-సౌమ్యతలకు ప్రతిరూపమైన మనాలి ఠాకూర్ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

రాజకీయ పదవి లేకపోయినా ప్రజాసేవలో ముందుండి మహిళలు, రైతులు, పేదలు, వృద్ధుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ ఆమె ప్రత్యేక గుర్తింపు పొందారని పలువురు ప్రశంసించారు. గ్రామగ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటిని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.

మహిళల సాధికారత, విద్య, ఆరోగ్యం, సామాజిక సేవల పట్ల మనాలి ఠాకూర్ చూపుతున్న నిబద్ధత అనేక మందికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాల్లో ఆమె చురుకైన భాగస్వామ్యం ప్రజల మనసులను గెలుచుకుంటోందని అన్నారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు మనాలి ఠాకూర్‌కు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు, ప్రజాసేవలో మరింత ముందుకు సాగే శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.







# స్నేహితుల చొరవతో అయిడపు శ్రీకాంత్ కుటుంబానికి ఆర్థిక సహాయం

- **మృతుడి కుటుంబానికి కందుల సంధ్యారాణి - పోచం చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు ..!**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 10 (డిడి9 వార్త):**

లింగాపూర్ గ్రామానికి చెందిన అయిడపు శ్రీకాంత్ ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సంఘటన మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.

శ్రీకాంత్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి చెందిన వారి స్నేహితులు అందరూ కలిసి స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి, ఆ మొత్తాన్ని ఈ రోజు బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పోచం దంపతుల చేతుల మీదుగా శ్రీకాంత్ తల్లిదండ్రులకు 20,000/ రూపాయలు అందజేశారు.

ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ..., చిన్న వయసులోనే కుమారుడిని కోల్పోయిన కుటుంబానికి ఇది తీరని లోటు అని, ఇలాంటి సమయంలో సమాజం మొత్తం వారి వెంటే ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్నేహితులు ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయమని, ఇది ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఒరగంటి సురేష్, ఆర్కుటి తిరుపతి, ఆర్కుటి రమాకాంత్, గుండు సురేష్, కందుల సంతోష్, తిప్పని హరీష్, కందుల సంజీవ్, సంతోష్, చింతల స్వప్న తదితరులు పాల్గొన్నారు..

# పురుషులకూ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి

- **మహిళలతో సమానత్వం కావాలి – ప్రభుత్వాన్ని కోరిన వెలుగు సంస్థ చైర్మన్ సురభి శ్రీధర్**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 10 (డిడి9 వార్త):**

మహిళలకు కల్పించిన విధంగానే పురుషులకు కూడా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, అయితే అదే సమానత్వ భావనతో పురుషులకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో మహిళలతో పాటు పురుషులు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారని గుర్తు చేశారు. మహిళలకు ఒక విధానం, పురుషులకు మరో విధానం అనుసరించడం సమంజసం కాదని అన్నారు. సమానత్వం అంటే కేవలం మహిళలకు మాత్రమే ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమేనా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మహిళలకు ఏ ప్రతిపాదనపై ఆర్టీసీ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారో, అదే ప్రతిపాదనపై పురుషులకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించి పురుషులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని లయన్ డా. సురభి శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.





# తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం మస్జిద్ ప్రారంభ గొప్ప ధార్మిక సభ..

- **ముస్లిం ఐక్య సంఘం - తెలంగాణ అధ్యక్షులు**
- **హజ్రత్ మౌలానా షేక్ ముజాహిద్ సాహెబ్**
- **ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ ఉపాధ్యక్షులు జనాబ్ షేక్ హుస్సేన్ సాహెబ్.**
- **బోనకల్ మండల అధ్యక్షులు మహబూబ్ పాషా**

**బోనకల్,జనవరి 10,(డీడీ 9 వార్త):**

మండల కేంద్రంలోని ముష్టికుంట్ల గ్రామంలో తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం కొత్తగా నిర్మించిన మజీద్ ప్రారంభోత్సవంలో గొప్ప ధార్మిక సభ నిర్వహించడం జరుగుతుందని సభా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా ముస్లిం ఐక్యసంఘం అధ్యక్షులు బోనకల్లు మండలం

ముఖ్య అతిధులు

హజ్రత్ మౌలానా రిజ్వానుద్దీన్ సాహెబ్ మారుఫీ,

షేకుల్ హదీస్ జామియా ఇస్లామియా ఇషాఅతుల్ ఉలూమ్ అక్కల్ కోవా మహారాష్ట్ర,

తెలుగు ప్రసంగీకులు హజ్రత్ మౌలానా అబ్దులు ముస్థఆన్ సాహెబ్ ,నాజీమ్ జామియా అతీఖుర్ రహ్మాన్ లిల్ బనాత్ అమరావతి, ఆం.ప్ర. మొదలగున్నవారు పాల్గొంటున్నారని.

ఈ పవిత్రమైన గొప్పధార్మిక సభలో ముస్లిం సోదరలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనవలసిందిగా ముస్లిం ఐక్య సంఘం బోనకల్ మండల అధ్యక్షులు మహబూబ్ పాషా తెలిపారు.

# రామగుండంలో అభివృద్ధి కాదు... కూల్చివేతలే పాలన!

- **దౌర్జన్య కాంగ్రెస్ పాలనకు చెక్ పెట్టాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి: వ్యాల్ల హరీష్ రెడ్డి**



**పెద్దపల్లి బ్యూరో, జనవరి 10 (డిడి9 వార్త):**

గత రెండేళ్ల కాలంలో రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, స్థానిక ఎమ్మెల్యే దౌర్జన్య పాలన సాగిస్తూ కూల్చివేతలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాస్టర్ ప్లాన్ లేకుండా, ప్రజాభిప్రాయం తీసుకోకుండా అర్ధరాత్రి బుల్డోజర్లతో అక్రమ కూల్చివేతలు చేపడుతున్నారని మండిపడ్డారు. ప్రశ్నించిన ప్రజలపై దౌర్జన్యం చేయడం కాంగ్రెస్ పాలనకు నిదర్శనమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 46 మైసమ్మ ఆలయాలను కూల్చి తీవ్ర పాపం మూటగట్టుకున్నారని విమర్శించారు. హనుమాన్ ఆలయ నిర్మాణానికి సొంత నిధులు వెచ్చిస్తున్నామని గొప్పలు చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనని, ప్రశ్నించిన వారిని దూషించడం ప్రజాస్వామ్యమా అని హరీష్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల ఆదేశాల మేరకే మున్సిపల్ అధికారులు కూల్చివేతలు చేపడుతున్నారని, ప్రజలకు సమాధానం చెప్పే స్థితిలో అధికారులు కూడా లేరన్నారు. సింగరేణి కార్మికుల ఉసురు కాంగ్రెస్‌కు తగులుతుంది ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే అమలు చేయడం లేదని, సొంతింటి పథకం, మారుపేర్ల సమస్యలు, కారుణ్య నియామకాలు, డిపెండెంట్ మెడికల్ బోర్డు వంటి అంశాలను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ నిర్లక్ష్యం కార్మికుల ఆగ్రహానికి దారి తీస్తుందని హెచ్చరించారు. ఎన్టీపీసీ బూడిద దందా - వందల కోట్ల అక్రమాలు ఎన్టీపీసీ బూడిద దందాతో వందల కోట్ల అక్రమాలు జరుగుతున్నాయని, స్థానిక ప్రజల ఉపాధిని దోచుకుంటున్నారని హరీష్ రెడ్డి ఆరోపించారు. ఈ అంశాన్ని హైదరాబాద్‌తో పాటు న్యూఢిల్లీలోనూ ఉద్యమాలతో ఎండగడతామని స్పష్టం చేశారు. 2023లో ఐటీ టవర్ కోసం అప్పటి ఐటీ మంత్రి కేటీఆర్ మంజూరు చేసిన రూ.25 కోట్ల నిధులు ఎక్కడికి వెళ్లాయో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత రెండేళ్లలో ఒక్క ఉద్యోగం కూడా రాకపోవడం కాంగ్రెస్ పాలన వైఫల్యమన్నారు. లక్ష్మీ నగర్‌లో ఒక్కో వ్యాపారికి కనీసం రూ.5 లక్షల నష్టం జరిగిందని, ఇదేనా అభివృద్ధి అని ప్రశ్నించారు. పరిశ్రమల ప్రాంతంలో తీవ్ర కాలుష్యంతో ప్రజలు గుండెపోటు, క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులతో మృతిచెందుతున్నారని, కాలుష్య నివారణకు తీసుకున్న చర్యలను ఎమ్మెల్యే వెల్లడించాలని డిమాండ్ చేశారు.

**ఎమ్మెల్యే సతీమణికి పోలీస్ ఎస్కార్ట్ ఎందుకు?**

పోలీసులు గ్రామాల్లో ప్రజలను భయపెడుతున్నారని, ఎమ్మెల్యే సతీమణికి ఏ హోదా లేకున్నా పోలీస్ ఎస్కార్ట్ ఇవ్వడంపై వివరణ ఇవ్వాలని హరీష్ రెడ్డి ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలి

రామగుండంలో కాంగ్రెస్ కూల్చివేతల దౌర్జన్య పాలనకు అంతం పలకాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మేయర్ సీటును కైవసం చేసుకోవాలని ప్రజలకు హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో మాజీ కోఆప్షన్ మెంబర్ తస్లీమా భాను, మాజీ కార్పొరేటర్లు అయిత శివ, అడ్డాల గట్టయ్య, రవి నాయక్, బొబ్బిలి సతీష్, బక్కీ కిషన్, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మహిళా ఉద్యమకారిణులు అనుముల కళావతి, పరుశ స్వాతి, యువజన విభాగ ప్రతినిధి బూరుగు వంశీకృష్ణతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పరిశుభ్రంగా గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి


- **నూతన నర్సరీ ప్రారంభించిన సర్పంచ్ బానోతు జ్యోతి కొండ**

**బోనకల్,జవనరి10,(డీడీ9 వార్త):**

గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయం వెనుక భాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన నర్సరీని సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ కొండ శనివారం శుభారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ, గ్రామంలో పచ్చదనం పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ నర్సరీని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నర్సరీ ద్వారా వివిధ రకాల పూల మొక్కలు, ఔషధ మొక్కలు, నీడనిచ్చే మొక్కలను పెంచి గ్రామంలోని ఖాళీ స్థలాలు, రోడ్ల ఇరువైపులా, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద నాటనున్నట్లు పేర్కొన్నారు. ఈ నర్సరీ గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూడా దోహదపడుతుందని, స్వచ్ఛ గ్రామ-హరిత గ్రామ లక్ష్య సాధనకు ఇది కీలకంగా మారుతుందని సర్పంచ్ జ్యోతి అన్నారు. గతంలో ఈ నర్సరీ స్మశానం వాటికి దగ్గర ఉండేదని అక్కడ మొక్కల సంరక్షణ ఇబ్బందికరంగా మారుతుందని అందుకనే ఆ నర్సరీని పంచాయతీ ఆఫీసు వెనక భాగంలో మార్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. గ్రామస్తులు ఈ నర్సరీని సద్వినియోగం చేసుకొని ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటాలని సర్పంచ్ కోరారు.

# ప్రపంచ ప్రసిద్ధ మేడారం మహాజాతర ఏర్పాట్లపై ప్రభుత్వ హై లెవల్ సమీక్ష

- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రుల బృందం మేడారం పర్యటన**
- **పాల్గొనున్న పొంగులేటి, దుద్దిళ్ల శ్రీధర్, కొండా సురేఖ, పొన్నం, సీతక్కలు**
- **రూ.250 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు దాదాపు పూర్తి**



**ఏటూర్ నాగారం, జనవరి 11,(డిడి9 వార్త)**

ప్రపంచ ప్రసిద్ధ మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వం హై లెవల్ సమీక్ష నిర్వహిస్తోంది. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఐదుగురు మంత్రులతో కూడిన బృందం ఆదివారం మేడారానికి రానుంది. ఈ బృందంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క పాల్గొననున్నారు. మహాజాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూ.250 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు దాదాపు పూర్తయ్యాయి. కొద్దిపాటి మిగిలిన పనులను ఈ నెల 15లోపు పూర్తిచేయాలని ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు సీఎం ఆదేశాల మేరకు మంత్రుల బృందాన్ని మేడారానికి పంపిస్తున్నట్లు సమాచారం. మేడారంలోని హరిత హోటల్‌లో జాతర అభివృద్ధిపై హై లెవల్ సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. సమావేశానికి ముందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రుల బృందం సమ్మక్క-సారలమ్మ దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు, మొక్కులు సమర్పించనున్నారు. అనంతరం గద్దెల పనులు, రోడ్లు, మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, భక్తుల వసతి ఏర్పాట్లను పరిశీలించనున్నారు. ఈ సమీక్షలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా ఎస్పీ కేకన్, ప్రభుత్వ ప్రత్యేక దూత శ్రీనివాస్ రాజుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. అధికారులు ఇప్పటికే శనివారం నుంచే మేడారంలో మకాం వేసి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ములుగు, పస్రా నుంచి ఇటునార్లాపురం వరకు, తాడ్వాయి మీదుగా మేడారం దాక అడుగడుగున పోలీసు బలగాలను మోహరించారు. మేడారం పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఆర్టీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి కొత్త ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రారంభించనున్నారు. అలాగే ఆర్టీసీ అధికారులు చేపట్టిన పనుల పురోగతిని కూడా పరిశీలించనున్నారు. సాధారణంగా జాతరకు పది రోజుల ముందు బస్టాండ్ ప్రారంభించడం ఆనవాయితీగా ఉన్నప్పటికీ, ఈసారి ముందుగానే ప్రారంభించడం విశేషంగా మారింది.

# ఆదివాసీలకు చేయూత..

- **నారీ శక్తి సేవా సంఘం అధ్యక్షురాలు పద్మ**
- **కీకారణ్య గొత్తి కోయలకు నిత్యవసరాలు పంపిణీ..**

**చర్ల, జనవరి 11(డిడి 9 వార్త)**

సేవ చేయడమే తమ మార్గమని కొత్తగూడెం నారీ శక్తి సేవా సంఘం అధ్యక్షురాలు పద్మ పేర్కొన్నారు. సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ, ఛత్తీస్ గడ్ సరిహద్దుల్లోని చర్ల మండలం రామచంద్రపురం గ్రామంలో ఆదివాసీలకు శనివారం రూ.20 వేల విలువైన నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో తమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. జీవితంలో సేవ చేయడం ద్వారానే సార్ధకత చేకూరుతుందన్నారు. తమ సంఘంలో ఆరు వందల మంది మహిళలు గ్రూపుగా ఏర్పడి సమాజ సేవ కోసం పునరాంకితంగా పనిచేస్తున్నామన్నారు. వికాస తరంగిణి అధ్యక్షులు గుంజి పురుషోత్తం, లత ,మంజు, మాధవి, మడకం చందు, ప్రశాంత్, మణికంఠ, లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

